కాలజ్ఞానం

దినఫలం

జూన్ 27, 2022

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

ఉద్యోగానికి సంబంధించి మంచి ఆఫర్లు వస్తాయి. వ్యాపారంలో ఉన్నవారికి కలిసొస్తుంది. ఆదాయం  పెరుగుతుంది. ఆర్థిక సమస్యలు కొద్దిగా పరిష్కారం అవుతాయి. వ్యాపారులు బాగా శ్రమపడాల్సి ఉంటుంది. వృత్తి నిపుణులకు పరవాలేదు. హామీలు ఉండవద్దు. పెళ్లి ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రేమలో విజయం సాధిస్తారు.

వృషభం (కృత్తిక 2,3,4, రోహిణి, మృగశిర 1,2)

రోజంతా ప్రశాంతంగా గడిచిపోతుంది. ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది.సంతానం నుంచి శుభవార్తలు వింటారు. పెళ్లి సంబంధం కుదిరే అవకాశం ఉంది. వ్యాపారులకు సమయం అన్నివిధాలా అనుకూలంగా ఉంది. ప్రేమ వ్యవహారాలలో ముందడుగు వేస్తారు. ఆర్థిక లావాదేవీలు జరపవద్దు.

మిథునం (మృగశిర 3,4, ఆర్ద్ర, పునర్వసు 1,2,3)

ఉద్యోగంలో అనుకోని సమస్యలు ఎదురవుతాయి. ఆదాయం నిలకడగా ఉంటుంది. ఇతరుల బాధ్యతలు నెత్తికెత్తుకోవద్దు. బంధువర్గంలో పెళ్లి సంబంధం కుదురుతుంది. సంతానం నుంచి శుభవార్తలు వింటారు. ఆర్థిక లావాదేవీలకు ఇది సమయం కాదు. ప్రేమ వ్యవహారాలు పరవాలేదు. వ్యాపారులకు శ్రమ తప్పదు.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఎంతో శ్రమ మీద కొన్ని ముఖ్యమైన పనులు పూర్తవుతాయి. ఆశించిన స్థాయిలో ఆదాయం పెరుగుతుంది. శుభకార్యాలు జరిగే సూచనలున్నాయి. బంధుమిత్రుల సహాయ సహకారాలు అందుతాయి. వ్యాపారులు, స్వయం ఉపాధివారికి ఆర్థికంగా పుంజుకుంటారు. ఆరోగ్యం జాగ్రత్త. స్నేహితురాలి మనసు గెలుచుకుంటారు.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1)

మీ సంతానంలో ఒకరికి పెళ్లి సంబంధం కుదురుతుంది. ఉద్యోగం ప్రశాంతంగా సాగిపోతుంది. ఆర్థిక లావాదేవీలకు అవకాశం ఉంది. ఇరుగు పొరుగుతో సమస్యలు తలెత్తవచ్చు. ప్రేమ వ్యవహారాలు నల్లేరు మీది బండిలా సాగిపోతాయి. వ్యాపారులకు ఆర్థికంగా బాగుంది. కుటుంబ సమస్య ఒకటి పరిష్కారమవుతుంది.

కన్య (ఉత్తర 2,3,4, హస్త, చిత్త 1,2)

ఉద్యోగంలో అధికారులు అనుకూలంగా వ్యవహరిస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. పరిచయస్తులతో పెళ్లి సంబంధం కుదురుతుంది. అనుకున్న పనులు చాలావరకు పూర్తవుతాయి. బంధువులతో పేచీలు తలెత్తుతాయి. ఎవరికీ హామీలు ఉండవద్దు. ఆరోగ్యం విషయంలో జాగ్రత్త. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి.

తుల (చిత్త 3,4, స్వాతి, విశాఖ 1,2,3)

అధికారుల నుంచి ఇబ్బందులు ఎదురవుతాయి. వ్యాపారం నిలకడగా సాగిపోతుంది. మీకు రావాల్సిన డబ్బు చేతికి అందుతుంది. వ్యాపారులు కష్టపడాల్సి ఉంటుంది. పెళ్లి సంబంధం వాయిదా పడుతుంది. అనవసర ఖర్చులతో బాగా ఇబ్బంది పడతారు. మిత్రుల సహాయంతో కొన్ని ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

ఉద్యోగంలో అధికార యోగానికి అవకాశం ఉంది. ఆర్థిక పరిస్థితి చాలావరకు ఆశాజనకంగా ఉంటుంది. అన్నివిధాలా సమయం అనుకూలంగా ఉంది. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు. చాలాకాలంగా చేస్తు న్న పెళ్లి ప్రయత్నం ఫలిస్తుంది. ప్రేమ వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. పిల్లల నుంచి శుభవార్త వింటారు.

ధనుస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఆర్థిక పరిస్థితి నిలకడగా ఉంటుంది. ఖర్చులు తగ్గించుకోవాల్సి ఉంటుంది. వ్యాపారంలో శ్రమ ఎక్కువ లాభం తక్కువ అన్నట్టుగా ఉంటుంది. నిరుద్యోగులకు ఉద్యోగం లభించే అవకాశం ఉంది. పలుకుబడి గలవారితో పరిచయాలు ఏర్పడతాయి. శుభ కార్యంలో పాల్గొంటారు. ప్రేమ వ్యవహారాల్లో ముందంజ వే స్తారు.

మకరం (ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం, ధనిష్ఠ 1,2)

గతంలో జరిగిన వ్యాపార లావాదేవీలు మంచి ఫలితాలనిస్తాయి. ఐ.టి నిపుణులకు విదేశాల నుంచి అన ుకూల సమాచారం అందుతుంది. కుటుంబ సభ్యులతో విందుల్లో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో ఉన్న సంతానం నుంచి శుభవార్తలు వింటారు. స్నేహితుల నుంచి సహకారం లభిస్తుంది. ఆరోగ్యం మెరుగు పడుతుంది.

కుంభం (ధనిష్ఠ 3,4, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3)

ఉద్యోగంలో ఎవరి సహకారమూ లభించకపోయినా లక్ష్యాలను పూర్తి చేస్తారు. తలపెట్టిన పనులు చాలా వరకు పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. వ్యాపారుల లాభాలు నిలకడగా కొనసా గుతాయి. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. నిరుద్యోగులకు ఉద్యోగం లభించే అవకాశం ఉంది. ఆరోగ్యం జాగ్రత్త.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

ఉద్యోగంలో అధికారుల నుంచి ప్రోత్సాహం లభిస్తుంది. ఆర్థిక, వ్యాపార లావాదేవీలు మంచి ఫలితాలని స్తాయి. బంధువులతో అపార్థాలు చోటు చేసుకుంటాయి. వ్యాపారుల ఆర్థిక పరిస్థితి మెరుగ్గా  ఉంటుం ది. అదృష్ట యోగానికి అవకాశం ఉంది. ఆరోగ్యం పరవాలేదు. ప్రేమ వ్యవహారాలు  అనుకూలంగా ఉం టాయి.